

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 30 జూన్ 2024 9 పేజీలు


# పెండింగ్ ధరణి దరఖాస్తులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి

- దరఖాస్తులను క్లియర్ చేయడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవు
- క్షేత్రస్థాయిలో పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిని సారించాలి
- సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్
- జిల్లా కలెక్టర్ లు, ఇతర రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- సింగిల్ అప్లికేషన్ కూడా తహసీల్దార్ లాగిన్లో పెండింగ్ ఉండకూడదు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రెవెన్యూ అధికారుల పరిదిలో ఎటువంటి పెండింగ్ దరఖాస్తులు ఉండకుండా కలెక్టర్ లు పర్యవేక్షించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి, ఇతర దరఖాస్తుల పరిష్కారం వివిధ రెవెన్యూ సంబంధింత అంశాలపై సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్ లు, ఇతర రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, జిల్లాల్లో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాలో జూన్ 15 నుంచి 28 వరకు (మిగతా 2లో)

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

- ఆలయంలో పూజలు నిర్వహించిన పవన్ కళ్యాణ్
- ఘన స్వాగతం పలికిన అభిమానులు జనసేన నాయకులు



**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ అంజన్న స్వామి వారిని శుక్రవారం ఏపీ డిప్యూటీ కొణిదెలసీఎం పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు వారికి ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో పవన్ కళ్యాణ్ గంట సేపు పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వారికి ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు. పవన్ కళ్యాణ్‌కు దారి పొడుగునా అభిమానులు జనసేన నాయకులు ఘన స్వాగతం పలికారు పెక్సీల నుఏర్పాటు చేశారు. ఎన్నికల ముందు కొండగట్టులో వారాహి ప్రచార వాహనానికి పూజలు చేయించారు. జరిగిన ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో జనసేన పార్టీ 21 స్థానాల్లో తో పాటు 2 పార్లమెంటు స్థానాలు విజయం సాధించడంతో స్వామివారిని దర్శించుకొని తిరిగి హైదరాబాదుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.














## రూ. 6.5 కోట్లతో డబుల్ బెడ్‌రూం ఇండ్లలో వసతుల కల్పన

- లాటరీ పద్ధతిలో 466 మందికి ఇండ్ల కెటాయింపు
- 17 మంది దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ లో అవకాశం
- అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వ లక్ష్యం
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



**సూర్య పెద్దపల్లి టౌన్**

రూ. 6.5 కోట్లతో డబుల్ బెడ్ రూం ఇండ్లలో మౌలిక వసతులు కల్పిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. స్థానిక అమర్ చంద్ కళ్యాణ మండపంలో శనివారం పెద్దపల్లి పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రమణారావు (మిగతా 2లో)

# పెండింగ్ ధరణి దరఖాస్తులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరించిన దరఖాస్తులతో పాటు పరిష్కరించాల్సిన దరఖాస్తుల వివరాలను గురించి వాకబు చేశారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యుటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. మరో వారంలోగా పెండింగ్ దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని, క్లియర్ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. కలెక్టర్ లు వారి జిల్లా పరిధిలోని ప్రతి మండలం వారిగా పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి వాటిని క్లియర్ చేయాలని సూచించారు. ఆర్ఎస్ఆర్ లిమిట్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, సక్సెషన్, మ్యుటేషన్, మొదలగు వివిధ సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన పద్ధతుల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి ఎల్ 0 పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు. దరఖాస్తులపై చర్యలు తీసుకోవడంలో ఎదురయ్యే సందేహాలను పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం సమీకృత గురుకుల విద్యా సంస్థల ఏర్పాటుకు అనుకూలంగా స్థలాన్ని గుర్తించాలని అన్నారు. వీడియో సమావేశంలో సిసిఎల్ ఏ కమీషనర్ తో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, జిల్లాలో దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించడం జరుగుతుందని, దరఖాస్తుల పరిష్కారంపై సిసిఎల్ఏ జారీ చేసే ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పరిష్కరించాల్సిన దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టిని సారించి అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించి వారంలోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డిఓ లు మహేశ్వర్, రమేష్ లు, తహసీల్దార్ లు, సంబంధిత రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగిల్ అప్లికేషన్ కూడా తహసీల్దార్ లాగిన్లో పెండింగ్ ఉండకూడదు

-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

జిల్లాలోని తహసీల్దార్ లాగిన్లో ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ ఉండకూడదని జిల్లా కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు. ప్రతి తహసీల్దార్ రోజుకు 200 పై దరఖాస్తులపై చర్యలు తీసుకొని ఆర్డిఓ నుండి జేసి ద్వారా కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. ప్రతిరోజు పెండింగ్ దరఖాస్తులను గురించిన వివరాలను తెలుసుకోవడం జరుగుతుందని, తహసీల్దార్ లాగిన్ నుండి పై అధికారులకు పంపించే ముందు దానికి సంబంధించి జతపరచాల్సిన ధృవీకరణలు, రిమార్కులను మరోసారి సరిచూసుకోవాలన్నారు. దరఖాస్తులు ఎక్కువగా ఉన్నట్లయితే మరింత సమయాన్ని కేటాయించడంతో పాటు, సెలవు రోజులలో కూడా వాటిని పరిష్కరించాలని పేర్కొన్నారు. దరఖాస్తును తిరస్కరించడానికి ముందు దానిని రిటర్న్ చేయాలని సూచించారు.

# రూ. 6.5 కోట్లతో డబుల్ బెడ్ రూం ఇండ్లలో వసతుల కల్పన

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి పాల్గొని లాటరీ పద్ధతిన 466 మంది లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేయగా తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లబ్ధిదారులకు ఇండ్లు కేటాయింపుకు ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. పారదర్శకంగా లబ్ధిదారులకు ఇండ్ల కేటాయించామని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నివాసయోగ్యంగా మార్చేందుకు విద్యుత్, త్రాగునీటి సరఫరా డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంక్, మొదలగు మౌళిక వసతుల పనులు మూడు, నాలుగు నెలల్లో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వసతులు పూర్తయితే లబ్ధిదారులు ఇండ్లలో నివసించడానికి వెళ్లవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇండ్లు ఉండాలనే లక్ష్యంతో మొదటి దశలో సొంత జాగా ఉన్న వారందరికీ ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని, అనంతరం రెండవ, మూడవ విడతలో జాగా లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి కావాల్సిన నిధులను సైతం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు రవాణా, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత విద్యుత్తు పథకాలు అమలు చేశామని తెలిపారు. రూ. 2 లక్షల రుణ మాఫీ ప్రక్రియ జరుగుతుందని, రాబోయే వానాకాలం నుంచి సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తహసీల్దార్ రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, వైస్ చైర్మన్ నాజ్మిన్ సుల్తానా, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నియంత పాలన పోయింది ప్రజాపాలన వచ్చిందని ప్రజలు సంతోష పడుతుంటే అంత అక్కసు ఎందుకు

## -సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

సూర్య కరీంనగర్ టౌన్

బిఆర్ఎస్ నియంత పాలన మాకొద్దు కాంగ్రెస్ ప్రజా పాలన ముద్దు అని ప్రజలు ఒక్కసారి కాదు మొన్నటి పార్లమెంట్ ఎన్నికలతో రెండు సార్లు బిఆర్ఎస్ పార్టీని బండకేసి కొట్టినా బుద్ది రాని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రజాపాలనను విమర్శిస్తున్నారని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేర్చుతూ ముందుకెళ్తున్న రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే ముందు ఒక్కసారి గత బిఆర్ఎస్ పాలనలో ప్రజలను ఎన్ని రకాలుగా మోసం చేసింద్రో ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివే నాయకులు ప్రజల వద్దకు వెళ్లి వాస్తవాలు



తెలుసుకోవాలని నరేందర్ రెడ్డి అన్నారు.ఇప్పటికే ఉచిత బస్సు సౌకర్యం,రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు,పదిలక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం,ఐదు వందలకు గ్యాస్ సిలిండర్ అమలు జరుగుతున్నాయని ఆరు నూరైనా ప్రజలకిచ్చిన ప్రతి హామీ నెరవేర్చే చిత్తశుద్ధి గల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇంఛార్జి మంత్రి ఎప్పుడు సమీక్ష చేయాలో బిఆర్ఎస్ నాయకులు నిర్ణయించేది కాదని ప్రజా పాలనలో ప్రజలకు ఎప్పుడు ఏది అవసరమో మాకు తెలుసని నరేందర్ రెడ్డి అన్నారు.పది సంవత్సరాలు ఒక్క రేషన్ కార్డు ఇవ్వనోల్లు రేషన్ కార్డులు ఇస్తలేరని మాట్లాడడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ నాయకుల వైఖరి దయ్యాలు వేదాలు వల్లించినట్టుందని నరేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని ఉనికి కాపాడుకోవడం కోసం పాపం బిఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్లు పెట్టి తంటాలు పడుతున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి,అబ్దుల్ రెహమాన్,కుర్ర పోచయ్య, పోరండ్ల రమేష్,షబానా మహమ్మద్,షేక్ షెహెన్షకొట్టే ప్రభాకర్, గంగుల దిలీప్,పాంద్రాల లింగమూర్తి, దీకొండ శేఖర్ బాబు,మామిడి సత్యనారాయణరెడ్డి,మిరాజ్,అష్రాఫ్,ఆమెర్,మాసుం ఖాన్,జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సేవలు అందించిన ఎంపీటీసీలకు ప్రత్యేక ధన్యవాదాలు

## -మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ

సూర్య గన్నేరువరం



మానకొండూరు నియోజకవర్గం గన్నేరువరం మండలం ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా మానకొండూరు శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరైనారు.చివరి సర్వసభ్య సమావేశం సందర్భంగా ఎంపీపీ, ఎంపిటిసిలకు ఘన సన్మానం చేసినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా జీవితంలో ప్రజల చేత ఎన్నుకోబడి 5 సంవత్సరాలు గ్రామాల్లో సేవలు అందించిన ఎంపిటీసీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చి ఐదు సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందించారు. ఎంపిటీసీ పదవిపోయిన మంచి చేయాలని సంకల్పం ఉన్నవారు ప్రజా జీవితంలో ఇంకా మరిన్ని సేవలు అందించాలి అని అన్నారు.ప్రజా జీవితంలో సంతృప్తి ఎప్పుడు ఉండదు మీరు ఇంకా గొప్ప లీడర్లుగా ఎదుగాలని గెల్చిన ఓడిన నిరుత్సాహపడకుండా ప్రజలకు సేవకులుగా ఉండి మంచి పేరు సంపాదించుకోవాలని కోరారు. అనంతరం మండలంలోని సమస్యలు పరిష్కరించాడానికి గ్రామ గ్రామాన పర్యటిస్తానని మొన్ననే పంచాయితీ రాజ్ అధికారులతో మాట్లాడి నిధుల మంజూరు కోసం మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లాను అని తెలిపారు.గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలం ఆపాలి

## -సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

సూర్య కరీంనగర్ టౌన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలం పాట ఆపాలని, సింగరేణి సంస్థకే నేరుగా కేటాయించాలని సిపిఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గీతా భవన్ చౌరస్తాలో శనివారం రోజున ప్లకార్డులతో నిరసనచేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూమంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర బీజేపీ ప్రభుత్వం వేలం వేస్తున్నదని సింగరేణి సంస్థ కూడా ప్రయివేటు సంస్థలతో పాటు వేలంపాటలో పోటీ పడాలని నిర్ణయించిందన్నారు. తెలంగాణలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థ అన్నారు. సహజంగానే శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాల




న్నారు. కానీ వేలంపాట ద్వారా ప్రయివేటు సంస్థలకు అవకాశం ఇస్తుందన్నారు. ఇప్పటికే నాలుగు బ్లాకులు గత బీఆర్ఎస్ పాలనలోనే మోడీ ప్రభుత్వం ప్రయివేటు సంస్థలకు అప్పగించిందన్నారు. మన రాష్ట్రం నుంచే బొగ్గు గనుల శాఖామంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాదు కేంద్రంగానే వేలంపాట ప్రక్రియను ప్రారంభించటం అన్యాయమన్నారు. పైగా సింగరేణిని ప్రయివేటీకరించబోమని బుకాయించడం సిగ్గుచేటు అన్నారు.బొగ్గు బ్లాకులన్నీ ప్రయివేట్ సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణికి మిగిలేదేముం దన్నారు. క్రమంగా సింగరేణి సంస్థను బలహీనపరచి మూతపడే వైపు మోదీ ప్రభుత్వం నెట్టుతున్నదని, తెలంగాణకు మణిహారంగా ఉన్న సింగరేణిని కాపాడుకునేందుకు రాష్ట్ర వ్యాపితంగా ప్రజలు కదలాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుందరెడ్డి, గుడికందుల సత్యం, జి బీమాసాహెబ్. జిల్లా కమిటీ సభ్యులు యు. శ్రీనివాస్ , ఎడ్ల రమేష్, డి.నరేష్, ఎం.పూజ జిల్లా నాయకులు తిప్పారపు సురేష్, జి.తిరుపతి నాయక్, రాయికంటి శ్రీనివాస్, పున్నం రవి, జి.కనకరాజు, కండె రాజు, కనకేష్ ,రోహిత్, వినయ్, సాయి, ఇసాక్, రాకేష్, రితీష్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు మున్సిపల్ ఆమోదం

సూర్య జమ్మికుంట

జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి 47 అంశాలను పాలకవర్గం ఆమోదం తెలిపినట్లు మున్సిపల్ ఛైర్మన్ రాజేశ్వర్ రావు కమీషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి వార్డుకు 5లక్షల చొపిన నిధులను కేటాయించగా, కౌన్సిల్ ఆమోదం తెలిపింది. రుద్రభూమికి 50 లక్షలు రానున్న వర్ష కాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డులలో ఫాగింగ్ మిషన్ సంబంధించిన సామాన్ల కొనుగోలుకు నిధులు కేటాయింపుతో పాటు 47 అంశాలతో కూడిన అభివృద్ధి పనులకు పాలకవర్గం ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ దేశిని స్వప్న కోటి , మేనేజర్ భుపాల్ రెడ్డి ఏఈ, కౌన్సిలర్లు, సీనియర్ అసిస్టెంట్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హామీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

## -నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



హామీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్అన్నారు. శనివారం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలుకావస్తున్నప్పటికీ... ఇచ్చిన ఒక్క మాట నెరవేర్చలేదు... రేవంత్ సిఎం అయిన తర్వాత ప్రజలను మోసం చేశాడనీ అన్నారు. ప్రజల వద్దకు పాలన పేరుతో ప్రతి నెల తీసుకుంటామని చెప్పి... నాలుగు నెలలు గడిచినా తీసుకోలేదు ...కొత్త రేషన్ కార్డులు... 5 వందలకు సిలిండర్... జీరో బిల్ కరెంట్... ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని పెద్ద ఎత్తున నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నారు... గత ప్రభుత్వాన్ని బదునాం చేస్తూ... దరఖాస్తులు తీసుకున్నారే తప్ప అమలు చేసిన పాపాన పోలేదు అని అన్నారు. ఎలెక్షన్ కోడ్ ముగి సింది... ఇప్పటికైనా సియం రేవంత్ రెడ్డి స్పందించి... హామీల అమలుకు కలెక్టర్ లకు ఇన్ స్ట్రక్షన్స్ జారీ చేయాలి అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు పథకం అభాసు పాలవుతుంది, గ్యాస్... జీరో కరెంట్ పథకాలు అమలు కాలేదు.. పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఏం సమాధానం చెబుతారు అని ప్రశ్నించారు. గ్రామాలకు వెళ్తే నిలదీస్తారని మంత్రులు... ఎమ్మెల్యేలు వెళ్ళడం మానేశారు. జూన్ మాసం ముగిసిపోతుంది... వర్షాలు పడుతున్నాయి ఇప్పటికీ రైతు భరోసా ఇవ్వలేదు అని అన్నారు. అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే 5 గురు మంత్రుల పై అవినీతి ఆరోపణలు రావడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం...7 నెలలు గడిచినా పూర్తి స్థాయి మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయలేదు...కీలకమైన హోం శాఖకు... విద్యా శాఖకు మంత్రులను నియమించలేదు అని అన్నారు. ఏడు నెలల కాంగ్రెస్ పాలనలో కాలేశ్వరం ప్రాజెక్ట్ ఫోన్ టాపిక్ ఎలక్షన్ కోడ్ పేరుతో కాలయాపన చేశారు తప్ప ప్రజల కోసం చేసింది ఏమీ లేదు .. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలు తిరగబడతారు గ్రామాల్లో తిరగనివ్వరు అని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నగర టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు మీర్ షౌకత్ అలీ బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ , 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, సత్తినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో మొక్కలు నాటిన బిజెపి కార్యకర్తలు

**సూర్య, ఇల్లందకుంట**



బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా శనివారం ఇల్లందకుంట మండలంలోని పలు గ్రామాలలో బిజెపి శ్రేణులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ బిజెపి ఆవిర్భావ స్ఫూర్తిదాత డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పురస్కరించుకొని బీజేపీ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. ప్రతి కార్యకర్త నాటిన మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. పచ్చని చెట్లు పర్యావరణానికి మెట్లు అని, కావున ప్రతి ఒక్కరూ వారి బాధ్యతగా చెట్లను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. చెట్లు నీడనివ్వడమే కాకుండా పర్యావరణ కు రక్షణగా ఉంటాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సింగిరెడ్డిరెడ్డి తిరుపతిరెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కందాల రాజేందర్, మల్యాల సర్పంచ్ గురుకుల సాంబయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆరెల్లి శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు పుట్టా శ్రీధర్, తిప్పర బోయిన సమ్మయ్య, అనిల్, కొత్త శ్రీనువాస్, చంద్రమౌళి, ఓదెలు, మల్లయ్య, యుగంధర్, ఐలయ్య పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత కోసమే జీవించిన గొప్ప వ్యక్తి డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ

### -మానకొండూర్‌లో మొక్కలు నాటిన బీజేపీ నేతలు

**సూర్య మానకొండూర్**



మానకొండూర్ మండల కేంద్రంలో 5వ పోలింగ్ బూత్ అధ్యక్షులు కొండ్ర స్వప్న-సురేష్ ఆధ్వర్యంలో డా. శ్యామ ప్రసాద్ జయంతి ఉత్సవాలలో భాగంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అహర్నిశలు కష్టపడ్డారని గుర్తు చేశారు. వారు కాశ్మీర్లో రెండు జెండాలు, రెండు విధానాలను వ్యతిరేకించి 370 ఆర్టికలను రద్దు చేయడానికి పలు ఉద్యమాలు నిర్వహించాలని తెలియజేశారు. వారి జయంతి ఉత్సవాలలో భాగంగా శనివారం మొక్కలు నాటడం జరుగుతుందని, బీజేపీ జాతీయ పార్టీ పిలుపుమేరకు ప్రతి కార్యకర్త తన ఇంటిలో వారి అమ్మతో కలిసి మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శులు కత్తి ప్రభాకర్ గౌడ్,సోన్నాకుల శ్రీనివాస్,ఓబీసీ మోర్చ మండలాధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్, కిసాన్ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి గాడిచర్ల భూమయ్య, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కోండ్ర వరప్రసాద్,ముడగాని అరుణ్ గౌడ్,కాల్వ సాయికుమార్, నాయకులు కోట శ్రావణ్ రెడ్డి, కొండ్ర హరీష్, సుధాకర్, గంగాదేవి శ్రీనివాస్, కూన రమేష్, పాల్గొన్నారు.

## చిన్న సన్నకారు రైతులకే రైతు బందు అమలు చేయాలి

**సూర్య, చొప్పదండి**



జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి ప్రత్యేక సర్వసభ్య సమావేశం సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. సమావేశంలో సొసైటీ సభ్యులు పాల్గొని రైతు బంధు పథకానికి సంబంధించిన పలు సూచనలు సలహాలు తెలియజేశారు. కొందరు రైతులు 5 ఎకరాలవరకే రైతు బంధు ఇవ్వాలని,ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్ తీసుకునే వారికి ఇవ్వకూడదని తెలిపారు. ఎక్కువ మంది రైతులు 10 ఎకరాలవరకు రైతుబందు పథకాన్ని వర్తింపజేయాలని సూచించారు. అధ్యక్షులు వెలమ మల్లారెడ్డి మాట్లాడుతూ రైతు బంధు 10 ఎకరాల వరకు ఇవ్వాలని కోరారు. కాగా ఈ తీర్మానాలు పై అధికారులకు పంపి ప్రభుత్వానికి చొప్పదండి సొసైటీ సభ్యుల సూచనలు తెలియజేస్తామని చెప్పారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయధికారి వంశీకృష్ణ,సొసైటీ ఉపాధ్యక్షులు ముద్దం మహేశ్, డైరెక్టర్లు ఆనందరెడ్డి, మల్లయ్య, రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి, మల్లారెడ్డి, పద్మ, కొమురయ్య,నర్సయ్య సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ కోటేశ్ లు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్ముతున్న పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఏబివిపి ఫిర్యాదు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ -ఏబివిపి కరీంనగర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్ముతూ విద్యను వ్యాపారం చేస్తున్న ప్రవేట్, కార్పోరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సదర్భంగా కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రవేటు, కార్పొరేట్ పాఠశాలలో లాభార్జనే ధ్యేయంగా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పట్టించుకున్న పాపాన పోలేదు అని వారు ఆరోపించారు. విద్యా సంవత్సరం ప్రారంభించిన అధికారులు ప్రవేటు కార్పొరేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోకుండా వ్యవహరిస్తున్నారన్నారు అని వారు తెలియజేశారు . ప్రవేటు కార్పొరేట్ పాఠశాలల్లో విద్యను వ్యాపారం చేస్తున్న DEO, MEO అధికారులు స్పందించకపోవడం బాధాకరం అన్నారు. ఇకనైనా ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలి అని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి బామండ్ల నందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలతాడేం మధు, జిల్లా హాస్టల్ ఇన్చార్జ శ్రీ వర్ధన్ కార్యకర్తలు ప్రదీప్, అభి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల పాఠశాలలో పండ్ల పంపిణీ

**సూర్య తిమ్మాపూర్**



జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల పాఠశాలలో పండ్ల పంపిణీ చేశారు. శనివారం సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కె.వెంకటేష్ తిమ్మాపూర్ లో ఉన్నటువంటి మానసిక వికలాంగుల ఫ్రీడం ఫైటర్స్ స్కూల్ సందర్శించి పిల్లల యొక్క యోగక్షేమాలు తెలుసుకొని వారికి గల సౌకర్యాలు ఇబ్బందులను అడిగి తెలుసుకుని వారికి పండ్లు పంపిణీ చేశారు. ఆకస్మికంగా వారి పాఠశా లలో గల వంటశాల, డార్మ్టోరీస్ తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంతంలో శుభ్రంగా ఉండాలని సిబ్బందికి తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శితో పాటు పాఠశాల ప్రధానో పాధ్యా యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన బిఆరెస్ నేతలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి ఇటీవల అకాలమరణం చెందిన నేపథ్యంలో పలువురు చొప్పదండి బిఆరెస్ నేతలు ఎమ్మెల్యే సత్యం ను పరామర్శించారు. చొప్పదండి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్,గడ్డం చుక్కారెడ్డి,సీనియర్ టీఆర్ఎస్ నాయకులు సీపెల్లి గంగయ్య,ఎండీ జహీర్,రాజేందర్,పంతంగి నందు గౌడ్ లు హైదరాబాద్లోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ

## జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు

**సూర్య తిమ్మాపూర్**



కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల తిమ్మాపూర్ లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కె వెంకటేష్ పిల్లలకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా బాలికలకు మాదకద్రవ్యాల నిరోధక చట్టాలపై, ఇతర చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ , ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 7వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షునిగా బండి మల్లేశం గౌడ్

**సూర్య - మానకొండూర్:**



కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మానకొండూర్ మండలం సదాశివపల్లి గ్రామానికి చెందిన బండి మల్లేశం గౌడ్ ను నియమిస్తూ కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. డీసీసీ అధ్యక్షుడు,మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షునిగా తనను నియమించినట్లు మల్లేశం తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,స్థానిక ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ లకు మల్లేశం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ పరిధిలో ఉన్న సదాశివపల్లి, హౌసింగ్ బోర్డు కాలనీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని మల్లేశం గౌడ్ తెలిపారు.


**పోయినది**

నమస్కారం నా పేరు మెండే దేవరాజు మాది నాగారం గ్రామం నిన్న అనగా తేదీ 27/06/2024 రోజున నా పాస్ పోర్ట్ రెన్యువల్ చేపిస్తామని నాగరం నుంచి కొనరావుపేట మీసేవ ఆఫీస్ కు బయలుదేరాను కానీ అక్కడికి వెళ్లి చూసేసరికి నా పాస్ పోర్ట్ లేదు. నాగారం కోనరావుపేట మార్గమధ్యంలో ఎక్కడో పడిపోయినట్టు ఉన్నది. పాస్ పోర్ట్ నెంబర్ K0894892 ఎవరికైనా దొరికినచో దయచేసి ఈ నెంబర్స్ కి కాల్ చేయగలరు. ఫోన్ నెం. 7729026460, 7330991802

## పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండజాగ్రత్తలు తీసుకోవాలి

### -మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య

**సూర్య -కోరుట్ల**

ప్రస్తుత వర్షాకాలంలో పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అన్నారు. శనివారంకోరుట్ల పురపాలక సంఘ కార్యాలయసమావేశ మందిరంలో కౌన్సల్ అత్యవసర సమావేశం జరిగినది. చైర్ పర్సన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 34 అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపినారు. ప్రస్తుత వర్షాకాలం దృశ్యపట్టణంలో అన్ని వార్డులలో రోడ్లపై గల గుంతలను మొ రంతో నింపుటకు రూ" 5.00 లక్షలు, నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయుటకు రూ" 5.00 లక్షలు, శానిటేషన్ నిర్వహణ కొరకు రూ" 10.00 లక్షలు, పట్టణంలోని 33 వార్డులలో మురుగు కాలువల పైన స్లాబ్ కల్వర్టులు నిర్మించుటకు రూ" 15.00 లక్షలు కేటాయించినారు. సమావేశంలో కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా డ్రైనేజీలు బాగు చేయించాలని, తాగునీటి వసతి కల్పించాలని చైర్పర్సన్ ను కోరగఅందుకు బదులుగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యుల కోరిక మేరకు పట్టణ ప్రజలకు ప్రస్తుత వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొనుటకు అధికారులకు ముందుగానే ఆదేశాలు జారీ చేయడం జరిగినదని అన్నారు.ఇట్టి సమావేశంలోవైస్ చైర్మన్ గడ్డమిది పవన్ , మున్సిపల్ కమిషనర్ బి. తిరుపతి, ఏ ఈ లక్ష్మి , టి పి ఓ ప్రవీణ్ , టి పి ఎస్ రమ్య , శానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్ , వార్డ్ కౌన్సిలర్స్, కో ఆప్షన్ - మెంబెర్స్ , విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిఎస్ మృతి పట్ల బిజెపి సంతాపం

**సూర్య, కోరుట్ల టౌన్**



మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మృతి పట్ల జగిత్యాల జిల్లా బిజెపి అధికార ప్రతినిధి కస్తూరి లక్ష్మి నారాయణ , జిల్లా కార్యవర్గ సభ్యుడు తులసి కృష్ణ, కోరుట్ల పట్టణ బిజెపి దళిత మోర్చ అధ్యక్షుడు బెక్కం అశోక్, బిజెపి నాయకులు రాగంశెట్టి సాయి, మ్యాకల గణేష్, అది పెల్లి మహేష్ గౌడ్ లు ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో డిఎస్ కీలక పాత్ర పోషించారనీ, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారని పేర్కొన్నారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజా సేవకు అంకితమయ్యారనీ, ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. డిఎస్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వారు వ్యక్తం చేశారు.

## మహిళ శక్తి యూనిట్లను సందర్శించిన విశాఖపట్నం వాసులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మిపూర్ గ్రామంలో మహిళ సంఘాల సభ్యులు నిర్వహిస్తున్న వివిధ మహిళ శక్తి యూనిట్లను జిల్లా జడ్జి నీలిమ సోదరీమణులు లలిత కుమారి,ధనలక్ష్మి లు శనివారం సందర్శించారు.లక్ష్మిపూర్ గ్రామంలో మహిళ శక్తి, కోల్డ్ ప్రేస్ అయిల్,పిండి,మిర్చి గిర్ని,మినీ రా రైస్ మిల్లు,పెండ్లి కుండల తయారీ యూనిట్, మహిళ శక్తి కుట్టు కేంద్రం ని పరిశీలించి,వాటి తయారీ విధానం వివరాలు,పొందిన రుణం,మార్కెటింగ్, బ్రాండింగ్, ఆదాయం తదితర విషయాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ గ్రామీణ మహిళలు మంచి మంచి ఆదయాభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అందుకు కృషి చేస్తున్న అధికారులను,సిబ్బంది,గ్రామ సంఘాల సభ్యులని అభినందించడం జరిగింది. అంతకు ముందు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సంపత్ రావు మహిళ శక్తి కుట్టు కేంద్రం ని పరిశీలించి రెండవ దశ స్కూల్ డ్రెసులు త్వరితగతిన కుట్టి అందివ్వాలని, మంచి మాడల్ కేంద్రం గా తీర్చి దిద్దాలని అన్నారు. వారితో డిపియం వెంకటేష్, ఏపియం వి.గంగాధర్, సి.సి.బి. మరియా, మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు.సత్తవ్వ,వి.ఓ.ఏ.లు భాగ్యలక్ష్మి, రాజ్య లక్ష్మి,పలువురు యూనిట్ సభ్యులు,కుట్టు కేంద్రం సభ్యులు ఉన్నారు.

## పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



తెలంగాణ ఆర్టీసీ మెట్‌పల్లి డిపో ఉద్యోగులుగా పని చేసిన గట్ల రమేష్, కే. రాంచందర్, కే. శంకరయ్య, ఏ. వెంకటేశం లు పదవి విరమణ పొందడంతో డిపో లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిపో మేనేజర్ వేదవతి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రాజారాం, నగేష్, రాఘవ, సురేష్, మహేష్, శేఖర్, వేణు గోపాల్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కమిషనర్

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణములోని అన్ని వారు లలో పారిశుద్ధ్య పనులనుముని సిపల్ కమీషనర్ ఎ. జగదీశ్వర్ గౌడ్ పరిశీలిం చారు.వర్షాకాలం సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముంద స్తు చర్య లు తీసుకొనుటకు ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని,సాయంత్రం వార్డుల్లో ఫాగింగ్ చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ప్రజలు సైతం పారిశుధ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని,చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి అని ఆయన సూచించారు.

## మాజీ మంత్రి డిఎస్ మృతి పట్ల సంతాపం

**సూర్య -కోరుట్ల**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మృతి పట్ల టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ సమయంలో డిఎస్ కీలక పాత్ర పోషించారనీ, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీకి డిఎస్ అందించిన సేవలు చిరస్మరణీయమనీ, సుధీర్ఘకాలం తన రాజకీయ జీవితంలో ప్రజా సేవకు అంకితమయ్యారనీ, ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. డిఎస్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## మురికి కాలువలు శుభ్రం చేయాలి

### -మున్సిపల్ కమిషనర్ మోహన్

**సూర్య మెట్‌పల్లి:-**



వర్షాలు కురుస్తున్ననందున మురికి కాలువలు శుభ్రం చేయాలని మురుగు కాలువలలో చెత్త నిల్వ ఉండకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆయన పారిశుధ్య పనులను తడి పొడి చెత్త సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ఇంటిలోని పాత కుండీలు, డ్రమ్ములు, ఖాళీ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఇన్చార్జి సానిటరీఇన్స్పెక్టర్గుర్రంరత్నాకర్, ముజీబ్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికునికి సన్మానం

**సూర్య, కోరుట్ల టౌన్**



గత 42 సంవత్సరాలుగా కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య విభాగంలో జవానుగా అపారమైన సేవలు అందించి, శనివారం పదవి విరమణ పొందిన బలవంతుల గంగ రాజంను మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, కార్యాలయ సిబ్బందితో కలిసి గంగరాజంను ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. అంతేకాకుండా సన్మానం అనంతరం స్వయంగా మున్సిపల్ కమిషనర్ తన కారులో గంగరాజంను, ఇంటి వద్ద వదిలి వచ్చారు. జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, ఆఫీస్ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పాల్గొనడం జరిగింది.

## కనికరం లేని కొడుకులు,కోడళ్ళకు కౌన్సిలింగ్

**సూర్య జగిత్యాల**



కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు,కోడళ్లకు జగిత్యాల ఆర్డీవో పి.మధుసూదన్ ఆదేశాల మేరకు ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్,, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్లు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. సారంగపూర్ మండలం కొనాపూర్ కు చెందిన తల్లి పంగ రాజవ్వ,జగిత్యాల మండలం మోతె గ్రామానికి చెందిన పడాల గంగు,మోరపల్లి గ్రామానికి చెందిన సంపతి గంగయ్య,బీర్ పూర్ మండలం కమ్మునూర్ గ్రామానికి చెందిన తోట భూమరాజం, గొల్లపల్లి మండలం ఇబ్రాజ్ పల్లి గ్రామానికి చెందిన సంకటి రాజవ్వ లకు సంబంధించిన వయోవృద్దుల పోషణ,రక్షణ చట్టం కింద ఇచ్చిన ఫిర్యాదుల కేసుల్లో కౌన్సిలింగ్ చేశారు. శనివారం ఆర్డీవో కార్యాలయం సమావేశ హాలులో జరిగిన కౌన్సెలింగ్ లో వయోవృద్ధుల చట్టంపై అవగాహన కల్పించి, తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే ట్రిబ్యునల్ అధికారి ఆర్డీవో 3 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని కౌన్సిలింగ్ చేశారు.ఈ కౌన్సి లింగ్ లో ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి తఫజుల్ హుస్సేన్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,చట్టం సెక్షన్ సహాయకులు పద్మజ,ఫీల్డ్ ఆఫీసర్ కొండయ్య, కొడుకులు,కోడళ్లు,తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## మున్సిపల్ అత్యవసర సమావేశం

### -పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల మున్సిపల్ అత్యవసర కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి తో కలిసి పాల్గొన్నారు.మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్లో పలు వార్డుల సమస్యల పై చర్చతో పాటు మున్సిపల్ ఏజండా, అదనపు ఏజండా పాస్ చేశారు కౌన్సిల్ సభ్యులు అదనపు ఏజండా లో జగిత్యాల పట్టణ యావర్ రోడ్ 100 ఫిట్ల రోడ్ విస్తరణ అంశాన్ని కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి సీఎంతో ఉన్న చొరవతో నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు.

## మేడిపల్లి సత్యంను పరామర్శించిన కార్పొరేటర్

**సూర్య మల్యాల**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కరీంనగర్ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ శనివారంమధ్యాహ్నం పరా మర్శించారు. సత్యం సతీమణి రూపా దేవి ఇటీవల మరణించిన నేపథ్యంలో సత్యంనుపరామర్శించి అనంతరం రూపా దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వారి వెంట తోడేటి బాబు తదితరులు పాల్గొన్నారు..

## డిఎస్ మృతి పట్ల ఎమ్మెల్సీ దిగ్భ్రాంతి

**సూర్య జగిత్యాల**



గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ధర్మపురి శ్రీనివాస్ భౌతికంగా మనను వీడటం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని,ఈ పరిస్థితులలో వారి ఆత్మకు శాంతి చేకూరాలని, శోకతప్తమైన వారి కుటుంబానికి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శనివారం నాడు ఒక ప్రకటనలో కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.డి ఎస్ విద్యార్థి దశ నుండి ఎన్ ఎస్ యూ ఐ, యువజన కాంగ్రెస్ నాయకుడిగా, ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు, వివిధ హోదాలో రాష్ట్ర కేబినేట్ మంత్రిగా ప్రభుత్వంలో ప్రధాన భూమిక పోషించారన్నారు. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడిగా,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయటంతోపాటు, రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ సమయంలో కీలకపాత్ర పోషించారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో చేర్చబడే విధంగా సిడబ్ల్యూసిలో ఆమోదింపచేయబడటంతోపాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తనవంతు ప్రధాన భూమిక పోషించారని పేర్కొన్నారు.తనకు వ్యక్తిగతంగా విద్యార్థి దశ నుండి సన్నిహిత మిత్రుడని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

# రెండు అవార్డులు గెలుచుకున్న కృషి విజ్ఞాన కేంద్రం

**సూర్య, సెంటినరీ కాలనీ**

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం లోని రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం కృషి విజ్ఞాన కేంద్రాల అన్యువల్ జోనల్ వర్క్ షాప్ 2024-25 లో పాల్గొనడం జరిగింది. ఈ వర్క్ షాప్ ఈ నెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు రాజమండ్రి లోని జాతీయ పొగాకు పరిశోధన సంస్థలో జరిగింది. ఈ వర్క్ షాప్ లో జోన్ 10 లో ఉన్న 72 కృషి విజ్ఞాన కేంద్రాలు పాల్గొన్నాయి. ఇందులో కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా విస్తరణ కార్యక్రమాలు నిర్వహించడంలో జోనల్ లెవెల్ లో మొదటి స్థానంలో నిలిచి అవార్డు అందుకుంది. మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఇన్ హార్టికల్చర్ కార్యక్రమం ను రైతుల్లో తీసుకెళ్లి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేసినందున ఈ విభాగంలో అవార్డును గెలుచుకుంది. ఈ అవార్డులను ఐసిఆర్ జోనల్-10 డైరెక్టర్ డా. షేక్ ఎన్ మీరా, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆయిల్ ఫామ్



రీసెర్చ్ డైరెక్టర్ డా.మాథుర్ చేతుల మీదుగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.అమనగంటి శ్రీనివాస్ అందుకున్నారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, ప్రధాన శాస్త్రవేత్త, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.అమనగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా కి ఈ రెండు అవార్డులో రావడం చాలా సంతోషకరమని, దీనికి విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ బోగే నీరజ ప్రభాకర్ సహకారము, విస్తరణ సంచాలకులు, విశ్వవిద్యాలయం అధికారుల సహకారం, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, స్టాఫ్ సహకారం, గ్రామ పంచాయతీ ల, రైతుల యొక్క సహకారం తో ఇది సాధ్యమైందని తెలియజేశారు. కృషి విజ్ఞాన కేంద్రం పెద్దపల్లి జిల్లా రైతాంగానికి వ్యవసాయం అనుబంధ రంగాలలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం మేలైన విత్తనాలను అధిక దిగుబడినిచ్చే పండ్ల మరియు పూల మొక్కలను అందించి రైతుల అభివృద్ధికి గ్రామాల్లో సహకరిస్తుంది. యువత మరియు మహిళ అభివృద్ధికి నైపుణ్యాలతో కూడిన శిక్షణ కార్ర్యమాలు విలువ ఆధారిత పదార్థాల ఉత్పత్తితుల తయారీ మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలియజేసారు. సింగరేణి వంటి సంస్థల ద్వారా రైతులకు సేంద్రియ వ్యవసాయం ద్వార పండ్లు కూరగాయల పెంపకం, మహిళల కి మగ్గం ఎంబ్రాయిడింగ్, విలువ ఆధారిత పదార్థాల తయారీ వాటి పైన శిక్షణ ఏర్పాటు చేశామని తెలియజేశారు. ముమ్మందు మరిన్ని రైతు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో చేపడుతూ రైతు అభివృద్ధికి తోడ్పడుతామని ఆయన వివరించారు.

## మన గ్రోమోర్ ఆధ్వర్యంలో రైతులకు సన్మానం

**సూర్య ఓదెల**



ఓదెల మండలం మన గ్రోమోర్ ఆధ్వర్యంలో అభ్యుదయ రైతుల ఆత్మీయ సమ్మేళనం ప్రోగ్రామ్ శనివారం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి కోరమండల్, మన గ్రోమోర్ కంపెనీ వారు అభ్యుదయ రైతులను గుర్తించి సంస్థ ద్వారా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి రైతు సోదరులకు అందించిన సేవలు గురించి తెలియజేశారు. కొత్త ప్రోడక్ట్ మెటా డెమో ను రైతుల ద్వారా ఆవిష్కరించిన ఏరియా మేనేజర్ నరేష్ ,మేనేజర్ అనిల్ కొత్త ప్రోడక్ట్ యొక్క ఉపయోగాల గురించి వివరించారు. కార్య క్రమం లో ఓదెల మండలం పోత్కపల్లి నుండి వంగ సంధ్య మహేష్ ,ఓదెల గ్రామా నికిచెందిన బోడకుంట మనీషా రాజులను ఎంపిక చేసి సన్మానిం చారు.

## పౌర హక్కులపై అవగాహన అవసరం

**సూర్య పెద్దపల్లి/ఎలిగెడు**



రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్క రూ అవగా హన కలిగి ఉండాలని ఎమ్మార్వో స్వర్ణ అన్నారు. ఎలిగేడు మండల బుర్హాన్ మియాపేట గ్రామం లో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో స్వర్ణ మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండయ్య రాజా, ఏఎస్ఐ భాస్కర్, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అంజయ్య,ఆర్ఐ విజయలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగరేణిలో పలువురికి జీఎంలుగా పదోన్నతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే పలువురు అధికారులకు జీఎం లుగా పదోన్నతి కల్పిస్తూ యాజమాన్యం శనివారం ఉత్తర్వులు జారీ చేసిం ది. వకీల్ పల్లి ఏజీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని రెస్క్యూ జీఎం గా పదోన్నతి కలిపించారు. బెల్లంపల్లి ఏరియా ఇంజనీర్ మోకాల్ల తిరుమల్ రావు ను సిహెచ్ పి ల జిఎం గా, ఎస్టీపిపి(జైపూర్) పవర్ ప్లాంట్ జిఎంగా, అక్కడే పనిచేస్తున్న ఎజిఎం కొండారెడ్డి శ్రీనివాసులు కు పదోన్నతి కల్పించారు.

## ప్రైవేటు పాఠశాల బస్సును అడ్డుకున్న గ్రామస్థులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామంలో శుక్రవారం గ్రామానికి ప్రైవేటు పాఠశాల బస్సులు రావద్దని ఆందోళన చేపట్టిన గ్రామస్తులు శనివారం సైతం ప్రైవేటు పాఠశాల బస్సులు, వ్యాన్ లను గ్రామస్థులు అడ్డుకున్నారు. పిల్లలు ప్రైవేటు పాఠశాలకు వెళ్తుండటంతో ప్రభుత్వ పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉందని, ప్రైవేటు పాఠశాల బస్సులు గ్రామానికి రావద్దంటూ ఆందో ళన చేపట్టారు.బస్సులు, వ్యాన్ ల నుంచి విద్యార్థులను దింపి ఖాళీ బస్సులను పంపించారు. ఎంపీటీసీ సభ్యు రాలు రమాదేవి రాయమల్లు, మాజీ సర్పంచి డొంకెన విజయ మొగిళి, ఎంపీ టీసీ మాజీ సభ్యుడు సాధనవేన కొంరయ్య, మాజీవార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అడ్రియాల గనిని సందర్శించిన డైరెక్టర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్& పా) ఎన్.వి.కే శ్రీనివాస్ శనివారం అడ్రియాల (ఏ.ఎల్.పీ) గనిని సందర్శిం చారు. ఏపిఏ జీఎం కొప్పుల వెంకటే శ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు తో పాటు సంబంధిత అధికారులతో జరిగిన సమావేశం నిర్వహించారు. లాంగ్ వాల్, బోల్టర్ మైనింగ్ పని తీరుపై చర్చించారు. 3 సిమ్ పంచ్ ఎంట్రీ పనులను పరి శీలించి, భద్రత పరంగా తీసుకోవాల్సిన చర్యలపై పలు సలహాలు, సూచన లు ఇచ్చారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అనుక్షణం, భద్రతతో విధులు నిర్వహించాలని, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యా లను సాధిం చుకోవాలని, అందుకు కావలసిన ప్రణాళికలను, చర్యలను చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ఓసీపీ-1 పీఓ నలజల రాధాకృష్ణ, ఓసీపీ-2 పీఓ కుర్మా రాజేందర్, అడ్రియాల ప్రాజెక్ట్ ఇంజనీర్ టి. రఘురాం, ఎస్.ఓఎం కె. జనార్ధన్, సివిల్ డివై ఏస్. ఈ పెద్దడ. రాజేంద్ర ప్రసాద్ లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రామగిరి ఆర్ఐ బదిలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రెవెన్యూ ఇన్స్పెక్టర్ పొట్ట రాజబాబు శనివారం బదిలీ అయ్యారు. ఆయనను మంథని ముత్తారం మండలం ఆర్ఐ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు ఆయన రిలీవ్ అయ్యారు.

## కునారంలో పౌర హక్కుల దినోత్సవం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామంలో తహసిల్దార్ జాహిద్ పాష ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్,తహసిల్దార్ ఎండి జాహెద్ పాషా, ఎంపీడీవో రామ్మోహన చారిలు పాల్గొని ఎస్సీ కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకు రావాలన్నారు. రెండు గ్లాసుల ధోరణిని విడనాడాలని, ఆలయాల్లో ప్రవేశాన్ని అడ్డుకోకూడదని, కుల మతాల తారతమ్యం చూపరాదని సూచించారు. దళిత వాడల్లో సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని, గ్రామాల్లో సంపూర్ణ అక్షరాస్యత తోనే వివక్ష దూరమవు తుంద న్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని గ్రామ స్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై నీలిమ, ఏవో నాగార్జున, ఎంపీటీసీ కొల్లూరి రమాదేవి రాజమల్లు, మాజీ సర్పంచ్ డొంకెన విజయ మొగిలి,మెడికల్ ఆఫీసర్ భావన, ఆర్ ఐ ఉదయశ్రీ, మాజీ వార్డు సభ్యులు, పౌర హక్కుల దినోత్సవ ప్రత్యేక అధికారి రాజశేఖర్, అంబేద్కర్ సంఘం నాయకులు, సిబ్బంది విష్ణు, స్వామి, స్థానిక నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## మినీ ట్యాంక్ బండ్ ఆకస్మిక తనిఖీ

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ను లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ఆకస్మిక తనిఖీ చేశారు . ఈ సందర్భంగా వారు ట్యాంక్ బండ్ పై డస్ట్ బిన్స్ యూరినల్ టాయిలెట్స్ జట్టీలు ఇతరత్రా డెవలప్మెంట్స్ చేసి ట్యాంక్ బండ్ పరిసరాలు సుందరి కరంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ , మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు సమస్యలపై ఎమ్మెల్యేకు కౌన్సిలర్ వినతి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి మున్సిపల్ 8వ వార్డులో నెల కొన్న సమస్యలపై పెద్దపల్లి ఎంఎల్ఏ చింతకుంట విజయ రమణా రావుకు కౌన్సిలర్ కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి సురేందర్ సన్నీ శనివారం వినతిపత్రం అందజేశారు. డ్రైనేజీలు, సిసి రోడ్ల నిర్మాణానికి సుమారు రూ. 40 లక్షలు నిధుకు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో కలిసి వార్డు సమస్యలను వివరించారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు వార్డు సందర్శన చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. తమ వినతిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తప్పకుండా నిధులను కేటాయిస్తానని హామీ ఇచ్చారని కౌన్సిలర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ మస్రత్, యండి మసూద్ పాల్గొన్నారు.

## గౌడ సంక్షేమం కోసం కృషి

**-సి ఐ రాజమౌళి గౌడ్**

**సూర్య-పెద్దపల్లి టౌన్**

త్వరలో నే గౌడుల సంక్షేమం కోసం పెద్దపల్లి జిల్లా లో ట్రస్టు ఏర్పాటుకు కృషి చేస్తానని మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ సి ఐ చిప్ప రాజమౌళి గౌడ్ అన్నారు పెద్దపల్లి లోని ఆర్ కె గార్డెన్ లో జరిగిన తన పదవి విరమణ సభలో మాట్లాడుతూ గౌడ జాతి ఐకమత్యం తో అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేలా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. కాల్వాశ్రీరాంపూర్ ఎంపీపీ గోపాగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ పోలీస్ శాఖ లో కానిస్టేబుల్ నుండి సిఐ వరకు అంచెలంచెలుగా ఎదిగి పేద ప్రజలకు ఉన్నత సేవాలాందించిన అధికారి చిప్ప రాజమౌళి గౌడ్ అని అన్నారు. మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ లో సి ఐ గా విధులు నిర్వహిస్తు ఈ నెల 30న పదవి విరమణ పొందుతున్న గట్టెపల్లి కి చెందిన రాజమౌళి గౌడ్ సన్మాన సభకు పెద్దపల్లి గోపా జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమం లో రామగిరి మండల ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య తో పాటు,సింగం సత్తయ్య గౌడ్,కోడూరి పర్శరాములు గౌడ్,పెద్దంపేట శంకర్ గౌడ్,మల్యాల రాంచంద్రం గౌడ్, అంతటి అన్నయ్య గౌడ్, భూషణ్ణవేణి రమేష్ గౌడ్,జాగిరి అంజిగౌడ్, ఏగోలపు సదయ్య గాడ్, పడాల కొమురయ్య గౌడ్,కోట సమ్మయ్య గౌడ్, పడాల సతీష్ గౌడ్,బండారి సునీల్ గౌడ్,బాలసాని లెనిన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక భాధ్యతగా కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

## -ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులను ప్రభుత్వం ఒక సామాజిక బాధ్యతగా వ్యవహరిస్తోందని, ప్రజాప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి,అభివృద్ధికి పెద్దపీటవేస్తుందని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్స్ లో వేములవాడ రూరల్, అర్బన్ మండలాల అర్హులైన 208 మందికి కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై చెక్కులను మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి తో కలసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి



చెక్కుల పంపిణీ ఎన్నికల కోడ్ వల్ల కాస్త ఆలస్యమైందని,ప్రభుత్వం సామాజిక బాధ్యతగా నిరుపేద బిడ్డలకు వివాహం జరిగినప్పుడు ఏలాంటి ఇబ్బంది తలెత్తకుండా కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకంతోడ్పాటు నందిస్తా యన్నారు. సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు.మహిళా తల్లులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించా మన్నారు.గృహజ్యోతి పథకం ద్వారా ప్రతి ఇంటికి 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు.ఇండ్లు లేని వారికి త్వరలోనే ఇంటి నిర్మాణా నికి బీసీలకు ఐదు లక్షల రూపాయలు, ఇతరులకు ఆరు లక్షల ఇవ్వడం జరుగుతుందన్నారు. వేములవాడ నియోజకవ ర్గానికి 3,500 ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు.ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం రెండు కూడా కొనసాగిస్తామన్నారు.ప్రజా ప్రభుత్వంలో మెరుగైన పాలనను ప్రజలకు అందిస్తామన్నారు.

## కాట్రపల్లిలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని బిజెపి నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బిజెపి కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ మాట్లాడుతూ నిరంకుశ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ముందుకు వచ్చిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని ఐదు మొక్కలు నాటాలన్న పిలుపు మేరకు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాముల కుమార్, నాయకులు జానపట్ల శ్యామ్, మోడెపు వినయ్, తాళ్లపల్లి అనిల్, ముప్పు కోటి, పెరుమల కోటి, శ్యామ్, రఘు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపాటి వర్షానికి నేలకొరిగిన అతి పురాతమైన బ్రిడ్జి

### -రాకపోలకు అంతరాయం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో యాదవ కాలనీ సమీపంలో ఉన్న గత 40 సంవత్సరాల క్రితం బ్రిడ్జి చిన్నపాటి వానకే కూలింది. అక్కడ ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఈ బ్రిడ్జి మరమ్మత్తు పనులను చేపట్టాలని రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం మధ్యలో ఉన్న బ్రిడ్జి కూలడం తో రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. అసలే వర్షాకాలం కావడంతో కాలువలోని నీరు బయటకు ప్రవేశించే ప్రమాదం ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వ అధికారులు స్పందించి నూతన బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

## స్కాలర్ షిప్ బకాయిలు విడుదల చేయాలి

### -ఏఐఎస్ఎఫ్

**సూర్య, హుజురాబాద్**

విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకివ్వాల్సిన ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లు దాదాపు 5 కోట్లకు పైగా బకాయిలున్నాయని, అదే విధంగా ఫీజు బకాయిలు సరిగా విడుదల చేయకపోవంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వేధిస్తున్న పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నత విద్య పై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని, విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యార్థులను అందుకోవాలని కోరారు.

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుపై విచారణ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన అంగూరు దేవయ్య ఇచ్చిన ఫిర్యాదు పై నమోదైన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పై శనివారం డీఎస్పీ నాగేంద్ర చారి విచారణ చేపట్టారు. ఈ మేరకు గ్రామ శివారులో గల వివాదాస్పద భూమి వద్ద ఎస్సై తో కలిసి విచారణ జరిపారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు,గ్రామస్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదకరంగా మారిన ట్రాన్స్ ఫార్మర్

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని రామకృష్ణాపూర్ - వీణవంక గ్రామాల మధ్య నుండి ప్రవహించే వాగుకు అడ్డంగా గత ప్రభుత్వం నిర్మించిన చెక్ డ్యాం నాణ్యత లోపంతో, సరైన సాంకేతికత వాడకపోవడంతో నీటి ప్రవాహానికి చెక్ డ్యాం ప్రక్కన ఉన్నటువంటి పంట పొలాలలో వరద ప్రవాహానికి భారీగా గండ్లు పడడం జరిగింది. నెల రోజుల క్రితం పునః ప్రారంభమైన పనులలో భాగంగా చెక్ డ్యాం కు ఇరువైపులా నీటి నిల్వ ఉండే విధంగా మట్టితో కట్టను నిర్మించే క్రమంలో రామకృష్ణాపూర్ గ్రామం వైపు ఉన్న మట్టి కట్ట ఎత్తుగా పోయడంతో విద్యుత్ స్తంభానికి అమర్చి ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. వీణవంక ట్రాన్స్ కో త్రిమూర్తి మాట్లాడుతూ... రైతులకు, పశువులకు ప్రమాదకరంగా ట్రాన్స్ ఫార్మర్ మారడానికి కారణం ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం అన్నారు. ఇదే విషయంపై ఇరిగేషన్ డిఈ వేణుగోపాల్ ను వివరణ కోరగా మట్టితో కట్ట గతంలోనే పోయడం జరిగిందని, కానీ ఈసారి నీటి నిల్వ కొరకై కొద్దిగా ఎత్తు పెంచడంతో ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా మారింది వాస్తవమేనని, ఈ విషయం మాకు తెలిసిన వెంటనే జమ్మికుంట డిఈఈ కి లెటర్ పెట్టడం జరిగిందని, ట్రాన్స్ ఫార్మర్ చుట్టూరా ప్రమాదం జరగకుండా తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు.

## నేడు విండో ప్రత్యేక సర్వసభ్య సమావేశం

**సూర్య, వీణవంక**

నేడు వీణవంక మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ ప్రత్యేక సమావేశం నిర్వహించబడుతుందని విండో చైర్మన్ మావురపు భాస్కర్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ సమావేశంలో రైతు బంధు పథకం పై సలహాలు, సూచనలు చేయడంతో పాటు రైతుల అభిప్రాయాలు స్వీకరించబడుతుందని, దీనికి రైతులంతా అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరని కోరారు.

## దేశ యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న బీజేపీ

**సూర్య చిగురుమామిడి**



యువత భవిష్యత్తుతో బిజెపి ప్రభుత్వం ఆడుకుంటుందని చిగురు మామిడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని వంశీ కృష్ణ అన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారం పై యువత గొంతును గల్లి నుంచి పార్లమెంట్ వరకు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో తీసుకెళ్తామని తెలిపారు. యువత భవిష్యత్తుతో ఆడుకునే బిజెపి ప్రభుత్వానికి త్వరలోనే తగిన బుద్ధి చెబుతామని యువత కోసం కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని తెలిపారు.

## కొలనూరు చెరువులో 20 కిలోల చేప లభ్యం

**సూర్య కోనరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూరు చెరువులో మత్స్యకారుల వలలో భారీ చేప చిక్కింది. కొలనూరు గ్రామంలోని కొత్తచెరువులో మత్స్యకారులు కొన్ని రోజులుగా చేపలు పడుతున్నారు. ఈ క్రమంలో శనివారం మత్స్యకారుల వలలకు భారీ సంఖ్యలో చేపలు చిక్కగా అందులో 20 కిలోల బరువు గల భారీ రవు చేప వలలో పడింది. భారీ చేప దొరకడంతో మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు.

## వ్యాసరచన పోటి విజేతలకు మెమెంటోలు... సన్మానం

### - వేములవాడ డిపో మేనేజర్ చేరాల మురళీకృష్ణ

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ డిపోలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశాల మేరకు "లక్షే లక్ష్యం" ప్రోగ్రాం కార్యక్రమంలో, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులను, "లక్షే లక్ష్యం" లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన చిన్నారులకు మెమొంటోలను, బహుమతులను అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించడం, తమ అకాడమీ కెరియర్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన టెన్త్ క్లాస్ లో 10/10 జీపీఏ సాధించిన, ఇంటర్మీడియట్లో 1000 మార్కుల గాను 967 మార్కులు సాధించిన ఉద్యోగస్తుల పిల్లలకు ఘనంగా సన్మానం, అలాగే ప్రోగ్రాంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, అందులో పాల్గొన్న ఆర్టీసీ సిబ్బంది,వారి పిల్లలను బహుమతులతో సత్కరించడం జరిగిందని వేములవాడ డిపో మేనేజర్ చేరాల మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఐ సత్యనారాయణ,ఏ ఎం ఎఫ్ శ్రీరామ్ చందర్,ఆర్టీసీ ఉద్యోగులు,సిబ్బంది, సెక్యూరిటీ హెడ్ గార్డు పి సి ఎస్ రావు, మెకానికల్ సిబ్బంది,సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానను అందుబాటులోకి తీసుకురావాలి

### - జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో నిర్మించిన పల్లె దవాఖాన ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామానికి చెందిన యువజన నాయకుడు శివ తేజరావు శనివారం కలెక్టరు కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పల్లె దవాఖాన ను ప్రారంభించి ఏడాది గడుస్తున్న ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.. ఇప్పటివరకు పల్లె దవాఖానలో సిబ్బందిని గాని, ఫర్నిచర్ గాని ఏర్పాటు చేయలేదని, ఇప్పటికైనా వేంటనే సిబ్బందిని నియమించి పల్లె దవాఖానను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

## వాసంతి దేవి చారిటబుల్ ట్రస్ట్ స్కాలర్ షిప్స్ అందజేత

**సూర్య. ఇల్లంతకుంట.**



వాసంతిదేవి చారిటుబుల్ ట్రస్ట్, ఎస్ వెంకట రామారావు ఏడ్యూకేషనల్ స్కాలర్షిప్ వారు రూ.1లక్ష ను శనివారం పాఠశాల లో అందజేశారు. మండలం లోని దాచారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2023-24 సం. లో 10తరగతి లో (ప్రథమ )స్థానం 10 జి పి ఏ సాధించిన గౌరవేణి మాణ్యత కు నగదు రూ.50 వేలు,ద్వితీయ స్థానంలో గజ్జల వర్షిని,గౌడుగు శ్రీవాణి,గౌరవేణి భవ్య లకు ఒక్కొక్కరికి రూ.13 వేల చొప్పున, తృతీయ స్థానం వాడే శ్వేత రూ.11 వేల నగదును ట్రస్టు సభ్యులు దామెర రవీందర్ రావు, దామెర భరత్, దామెర శరత్, జోగిని పెల్లి శ్రవణ్, సురభి కమలాకర్ రావు, ట్రస్ట్ కుటుంబ సభ్యులు అందరూ కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బర్ల తిరుపతి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాణి, ఉపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి,ఐరెడ్డి ప్రదీప్ రెడ్డి, లావుడియా శ్రీను నాయక్,ఏ.ఏ.పి.సి. ఛైర్పర్సన్ ముత్యాలు, మాజీ రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు వాడే సంజీవరెడ్డి, మాజీ ఎస్.యం.సి.చైర్మన్ రమేష్ గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల చేరిన శ్రీరామ ధనస్సు

**సూర్య, కోరుట్ల టౌన్**



అయోధ్యలోని రామునికి ధరించిన ధనస్సు శనివారం సాయంత్రం పట్టణంలోని రామాలయానికి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చేరింది. ఈ ధనుస్సు ఏడడుగుల ఎత్తుతో 13కిలోల వెండితో, ఒక కిలో బంగారంతో తయారు చేయబడింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వనతడుపుల మురళి, పైకారి రవి,కట్కం సునీల్, అడ్వాల ప్రభాకర్, ఛిద్రాల రామన్న తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

## -రోడ్డు భద్రత - ట్రాఫిక్ నియమాలు పాటించాలి

## -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - ట్రాఫిక్ ఉల్లంఘనలపై పోలీసుల స్పెషల్ డ్రైవ్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత 20 రోజులుగా ట్రాఫిక్ ఉల్లంఘనలపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.ఈ సందర్భంగా వేములవాడ, సిరిసిల్ల ప్రధాన పట్టణాలతో పాటు జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు.మైనర్ డ్రైవింగ్, లైసెన్స్,నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మొబైల్ ఫోన్ డ్రైవింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్, నిబంధనలకు విరుద్ధంగా సైరెన్ ఉపయోగించే వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి కేసులో నమోదు చేశారు. ఈ తనిఖీల్లో మైనర్ డ్రైవింగ్ లపై 414 , లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై 831, సెల్ ఫోన్ డ్రైవింగ్ 163 ,మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై 334 ,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై 326 కేసులు నమోదు చేశారు.నెంబర్ ప్లేట్ లేకుండా నడుస్తున్న 558 వాహనాలను గుర్తించి వాటికి నుంబెర్ ప్లేట్స్ ఏర్పాటు



చేయించారు.ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ప్రజలు రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. వాహనాల తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయడం తమ ఉద్దేశ్యం కాదని,రోడ్డు ప్రమాదాల నివారణే తమ ప్రథమ లక్ష్యమని అన్నారు. రోడ్డు ప్రమాదాల ద్వారా సంభవించే మరణాలు కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వ్యక్తి కుటుంబమే కాకుండా, ప్రమాదానికి కారణమైన వ్యక్తి కుటుంబం కూడా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు క్షేమంగా గమ్య స్థానాలు చేరుకోవాలనే ఉద్దేశ్యంతో తనిఖీలు చేపట్టడం జరుగుతుందని, ప్రజలు ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్ ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.రోడ్డు,ట్రాఫిక్ నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇచ్చి వారిని ప్రోత్సహించవద్దని తల్లిదండ్రులకు,వాహనాల యజమానులకు సూచించారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం అని, నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వాహనాదారులు ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని,లైసెన్స్ లేకుంటే ప్రమాదాలు జరిగిన సందర్భంల్లో వర్తించే ప్రమాద భీమా ప్రయోజనాలు వర్తించవని అన్నారు. ప్రతి వాహనదారులు తమ వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవడం వలన దొంగతనం జరిగిన వాహనాలను గుర్తించవచ్చని పేర్కొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

## - డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్,ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.విజయలక్ష్మి పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్ -2, కామర్స్ -1, హిస్టరీ-1 సబ్జెక్టుల్లో పీజీ 55 శాతం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పీహెచ్ డి , నెట్, సెట్,బోధన అనుభవం ఉన్న వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, అర్హత కలిగిన అభ్యర్థులు బుధవారం 03-07-2024 సాయంత్రం 4 గంటల లోపు అప్లికేషన్స్ డిగ్రీ కళాశాలలో ఇవ్వగలరని ఎంపిక ప్రక్రియ గురువారం 04-07-2024 ప్రభుత్వ డిగ్రీ కళాశాల(సిరిసిల్ల)లో ఉదయం 10:00 గంటలకు నిర్వహించబడునని తెలిపారు.

# మహిళా కౌన్సిలర్ వినూత్న నిరసన

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ నేరేళ్ల శైలజ వినూత్న నిరసన తెలిపారు. శనివారం కాలనీవాసులతో కలిసి అసంతృప్తిగా ఉన్న సీసీ రోడ్డుపై బైఠాయించి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కౌన్సిలర్ శైలజ మాట్లాడుతూ గత సంవత్సరం సీసీ రోడ్డు వేసి కల్వర్టు నిర్మించకుండా వదిలేశారని, దానివల్ల వేసిన సీసీ రోడ్డు వినియోగానికి నోచుకోకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఎన్నిసార్లు అధికారులతో మొరపెట్టుకున్న లాభం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాధనాన్ని వృధా చేస్తూ ప్రజలను కష్టాల పాలు చేస్తున్నారని, భజన కార్యక్రమం ద్వారానైనా బుద్ధి తెచ్చుకొని వెంటనే కల్వర్టు నిర్మాణం చేపట్టి, సీసీ రోడ్డును కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాగ్ మాజీ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, కాలనీవాసులు మచ్చ లచ్చయ్య, వేముల లక్ష్మణ్, మహమ్మద్ షబ్బీర్, అనిత, అక్షర, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు పరామర్శ

## -న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు

**సూర్య గంభీరావుపేట**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి ఇటీవల మృతి చెందగా న్యాప్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు శనివారం రోజున ఆయనను పరామర్శించారు. హైదరాబాదులోని అల్వాల్ లోని తన నివాసం లో రూపాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సత్యం కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.

# ఆర్టీసీ కళాబృందం అధ్వర్యంలో "లక్షే లక్ష్యం" పై సాంస్కృతిక కళా ప్రదర్శన

## - వేములవాడ డిపో మేనేజర్ చేరాల మురళీకృష్ణ

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ ఆర్టీసీ బస్ డిపోలో,వేములవాడ-తిప్పాపూర్ ప్రయాణ ప్రాంగణంలో శనివారం ఉదయం కరీంనగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఆదేశాల మేరకు, డిపో మేనేజర్ అధ్వర్యంలో "లక్షే లక్ష్యం" కార్యక్రమం పై ఆర్టీసీ కళాబృందం కళాకారులచే ఆట-పాటలతో డ్రైవర్లను, కండక్టర్లను చైతన్యపరిచారు. ప్రయాణికులను ఉద్దేశించి బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై, మహాలక్ష్మి పథకం ఏర్పడిన నుండి బస్సులలో మహాలక్ష్మీలు ఎక్కువగా ప్రయాణం చేస్తున్న సందర్భంగా సెల్ ఫోన్లు,బ్యాగులు దొంగతనం లాంటి పరిస్థితుల పై ఆట-పాటలతో,సాంస్కృతిక కళా ప్రదర్శన ద్వారా ప్రయాణీకులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ చేరాల మురళీకృష్ణ,ఎం.ఎఫ్. శ్రీరామ్ చందర్,టీ.ఐ. సత్యనారాయణ, పి ఆర్వో శ్రీనివాస్,ఆర్టీసీ కళాబృందం ఇంచార్జి కమల, ఆర్టీసీ సిబ్బంది,ప్రయాణీకులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకంపై అభిప్రాయ సేకరణ

**సూర్య తంగళ్లపల్లి**

నేరల్ల ప్యాక్స్ ఆధ్వర్యములో ప్రత్యేక మహా జనసభ నిర్వహించారు.ఈ సందర్భంగా రైతుల నుండి రైతు భరోసా పైన అభిప్రాయాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ భాస్కర్,నేరెళ్ల ప్యాక్స్ చైర్మన్ భాస్కర్ గౌడ్,మండల వ్యవసాయ అధికారి సందీప్, జిల్లా ఆడిట్ ఆఫీసర్స్ అరుణ జ్యోతి, వినోద్ కుమార్, పాక్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్స్ అనిల్ రెడ్డి రాజాయ్య, పాక్స్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# దాచారం జడ్పీహెచ్ఎస్‌కు "ఈదులకంటి" కంప్యూటర్లు వితరణ

**సూర్య .ఇల్లంతకుంట**



మండలంలోని దాచారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఈదులకంటి శ్రీనివాస్ రెడ్డి ఐదు కంప్యూటర్లువితరణ చేశారు . శ్రీనివాస్ రెడ్డి తల్లిదండ్రులు అతిథులుగా పాల్గొని విద్యార్థులకు ఆశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాణి,పాఠశాల చైర్ పర్సన్ ముత్యాలు, ఎంపి టిసి బర్ల తిరుపతి,వాడే సంజీవరెడ్డిమారవేణి రమేష్, ఉపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి,ఐరెడ్డి ప్రదీప్ రెడ్డి, లావుడియా శ్రీను ,గ్రామస్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవం

**సూర్య తంగళ్లపల్లి**



గోపాలరావుపల్లి గ్రామం అంబేద్కర్ సంఘం భవనంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జోగం రాజు,ెంవెన్యూ ఇన్స్పెక్టర్ దినేష్,సోషల్ వెల్ఫేర్ సిబ్బంది,స్థానిక ఎంపిటిసి సభ్యులు దుర్గాప్రసాద్, వివిధ పార్టీల నాయకులు, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు,సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారి సేవలో కళాతపస్వీ యెల్ల పోశెట్టి

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన ప్రముఖ జానపద కళాకారులు, కళాతపస్వీ యెల్ల పోశెట్టి శనివారం తన కుటుంబ సమేతంగా వరంగల్ లోని శ్రీ భద్రకాళి అమ్మవారిని,వేయి స్తంభాల ఆలయాన్ని దర్శించుకొని,మొక్కులు చెల్లించుకొని,దర్శించుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి డీఎస్ ఉత్తమ సేవలందించారు

## -డీఎస్ మృతికి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది సంతాపం

**సూర్య, వేములవాడ**



సీనియర్ రాజకీయ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పిసీసీ అధ్యక్షులు,మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మృతి పట్ల ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి శ్రీనివాస్ తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజాసేవకు అంకితమయ్యారని, కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేని అన్నారు. డీఎస్ లేని లోటు తీర్చలేనిదన్నారు.డీఎస్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని,వారి కుటుంబ సభ్యులకు ఆది శ్రీనివాస్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సాయిచంద్ వర్ధంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ అధ్యక్షులు వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతి వేడుకలు భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ అధ్యక్షులు వేద సాయి చంద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా సంస్మరణ కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు.సాయిచంద్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సాయి చంద్ తన గానంతో ఎంతోమంది యువకులను ఉత్తేజపరిచారని,తెలంగాణ సాధనలో తన వంతు కృషి చేసిన గొప్ప వ్యక్తి సాయిచందని కొనియాడారు.నివాళులర్పించిన వారిలో...టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**
**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

సూర్య కోనరావుపేట



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ అన్నారు. శనివారం కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 121 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ తో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని అన్నారు. రైతులకు ఒకే దఫాలో రూ .2లక్షల రుణమాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. మహిళ భరోసా పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ,గృహ జ్యోతి వంటి పథకాలను అమలు చేస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తానన్నారు. అనంతరం మండలంలోని వట్టిమల్లో ఇటీవల మరణించిన అనుముల రాజేశం కుటుంబాన్ని పరామర్శించారు. భాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్, వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, తహశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు, ఎంపీటీసీలు చారి, యాస్మిన్ పాషా, మంజుల, లక్ష్మీ,మల్లేశం ,ప్రవీణ్,పాక్స్ చైర్మన్లు బండ నర్సయ్య,రామ్మోహన్ రావు,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్, కచ్చకాయల ఎల్ల య్య, యూత్ అధ్యక్షుడు బొర్ర రవీందర్,సోషల్ మీడియా ఇంచార్జి పాకాల వినయ్ గౌడ్,

# పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

**-కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు కృష్ణారెడ్డి**

సూర్య తిమ్మాపూర్



గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. బీజేపీ సిద్దాంత కర్త స్వర్గీయ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి-జయంతి కార్యక్రమాలకు సంబందించి జూన్ 23 నుండి జులై 6 వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని పార్టీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశ విభజన లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏర్పాటు చేసిన 370 ఆర్టికల్ రద్దు కోసం శ్యామా ప్రసాద్ చేసిన పోరాటలను కొనియాడారు. 370 ఆర్టికల్ వల్ల కాశ్మీర్ లో వ్యక్తిగత స్వేచ్ఛ ను కోల్పోయిన ప్రజల కోసం శ్యామా ప్రసాద్ తన జీవితాన్ని త్యాగం చేసుకున్నాడని పేర్కొన్నారు. ఆయన యొక్క ఆశయాలను కొనసాగించే క్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆర్టికల్ 370 ను రద్దు చేసి రాజ్యాంగాన్ని,ప్రజాస్వామ్యాన్ని రక్షించారని అన్నారు. ప్రతీ గ్రామంలో బూత్ ల వారిగా బీజేపీ కార్యకర్తలు మొక్కలు నాటి ఆయనకు ఘనమైన నివాళులర్పించామని తెలిపారు. మన్నెంపల్లి బూత్ అధ్యక్షులకు శాలువాతో సన్మానం చేసారు. బిఆర్ఎస్ కు చెందిన సానగొండ చంద్రయ్య కు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరచారి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, దళిత మోర్చ అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్, కిసాన్ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, బూత్ కమిటీ అధ్యక్షులు గొల్ల గణేష్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,అన్నాడి రమణా రెడ్డి, సిర్ర సమ్మయ్య, సిర్ర దేవరాజు, లస్మయ్య, గుంటి శ్రీధర్, కామెర వెంకటేష్,కందుకూరి ఈశ్వర చారి,పాములగారి రాజ్ కుమార్, పొర్నంది లచ్చవ్వ, రమ, గొల్లె శ్రీనివాస్, కోమురయ్య, మహేందర్ తో పాటుగా మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ అధ్యక్షతన సాధారణ మున్సిపల్ సమావేశం

సూర్య, వేములవాడ




రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామ తీర్థపు మాధవి-రాజు అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం జరిగింది.సమావేశానికి ముఖ్యఅతిథిగా వేములవాడ నియోజకవర్గ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు మాట్లాడుతూ ఎజెండా లో పొందుపరిచిన అంశాలను పాలకవర్గ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులతో చర్చించి అన్ని అంశాలను ఆమోదం చేయడం జరిగిందని అన్నారు. నిరుపేదలకు దహన సంస్కారాలు భారం కాకూడదని కేవలం రూ.101 తో దహన సంస్కారాల కు అవసరమయ్యే వైకుంఠ రథం,కట్టెలు, డీజిల్, నీటి సరఫరాను 101 రూపాయలకే మూల వాగులోని వైకుంఠధామంలో అందించాలని,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి విన్నవిస్తూ గత ప్రభుత్వంలో ప్రతినెలా మున్సిపాలిటీ కి పట్టణ ప్రగతి నిధులు వచ్చేవని,ఇప్పుడు కూడా ప్రతినెలా నిధులు వచ్చేలా చూడాలని, శ్యామ కుంట లో రూ.3 కోట్లతో నిర్మించిన విజిటేబుల్ మార్కెట్ ను ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చొరవ తీసుకోవాలని, అదేవిధంగా గతంలో మంజూరైన అభివృద్ధి పనుల ను వేగవంతం చేయాలని పట్టణంలో పలు అభివృద్ధి పనులు రోడ్లు గానీ, డ్రైనేజీలు గురించి,ఇతర అభివృద్ధి పనుల గురించి ప్రభుత్వం నుండి దాదాపు రూ.10 కోట్లు నిధులు మంజూరు అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు పాలకవర్గ సభ్యులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు.వేములవాడ సమగ్ర అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం తరపున ఎమ్మెల్యే కు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని వారన్నారు.అనంతరం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు చెప్పిన సూచనలను పరిగణలోకి తీసుకొని ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకవచ్చి మున్సిపల్ కు అన్ని రకాలు సహాయ సహకారాలు అందిస్తూ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అన్వేష్,వైస్ చైర్మన్ బింగి మహేష్,పాలకవర్గ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు,డి.ఈ. తిరుపతి,ఏ.ఈ. లు నరసింహస్వామి,నర్మద, మున్సిపల్ అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ సస్పెండ్

సూర్య-గోదావరిఖని:

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని రామగిరి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్.సదానందం ను సస్పెండ్ చేస్తూ శనివారం సాయంత్రం ఇక్కడి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు.క్రమశిక్షణ రాహిత్యంగా విధులు నిర్వర్తించడంతోపాటు పోలీసు శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా విధులు నిర్వర్తించినందుకు గాను సదరు కానిస్టేబుల్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని సీపీ తెలిపారు. రామగుండం కమిషనేరట్ పరిధిలో పనిచేసే అధికారులు, సిబ్బంది క్రమశిక్షణ రాహిత్యంగా, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినా, పోలీస్ వ్యవస్థకు, ప్రతిష్ట కు భంగం కలిగే విధంగా ప్రవర్తిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

## గుట్ట పై అస్థిపంజరం గుర్తింపు

సూర్య-పెద్దపల్లి రూరల్



పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామ పంచాయితీ గట్టు సింగారం గుట్టపై గుర్తుతెలియని మగ వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. గొర్ల కాపరులు గుట్టపై మృతదేహం అస్థిపంజరం గుర్తించి పంచాయితీ కార్యదర్శికి సమాచారం అందించారు.పంచాయితీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు బసంత్ నగర్ ఎస్ఐ ఆర్.స్వామి తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని సందర్శించి మనిషి అస్థి పంజరం గుర్తించారు. మృతుని వయస్సు 25 నుండి 40 ఏళ్ల మధ్య ఉంటుందని ఎస్సై తెలిపారు. సంఘటనా స్థలంలో వైద్యులచే అస్థిపంజరంకు పంచనామా నిర్వహించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ స్వామి తెలిపారు

**పదవి విరమణ పొందిన పోలీసు అధికారులకు**

## వీడ్కోలు పలికిన కరీంనగర్ పోలీస్ కమీషనర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి




కరీంనగర్ కమీషనరేట్ లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్స్ గా పనిచేస్తూ, పదవీకాలం ముగిసిన నలుగురు ఏఎస్సై లు బాపు రెడ్డి స్పెషల్ బ్రాంచ్, కాశెట్టి కిషన్, పి విజేందర్ ఆర్మ్డ్ రిజర్వు విభాగం, ఎన్ లింబా 43 సంవత్సరాలు 5) బి బాల్ రెడ్డి, ఎం. ఎ . ముతాలిబ్ జూనియర్ అసిస్టెంట్ సుదీర్ఘ కాలం పోలీసు శాఖకు సేవలందించి శనివారం నాడు పదవి విరమణ పొందారు. కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. ఇంతకాలం సేవలందించగలిగారంటే కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. పదవి విరమణ పొందుతున్నఅధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న అధికారులకు కమీషనర్ చేతుల మీదుగా పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ , రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (వెల్ఫేర్), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ బారిన పడితే.... జీవితాలు ఆగం

**- న్యాయమూర్తి పద్మ సాయి శ్రీ**

సూర్య, హుజురాబాద్



భావి భారతవనికి మూల స్తంభాలైన యువత డ్రగ్స్ బారిన పడితే వారి జీవితాలు ఆగమవుతాయని హుజురాబాద్ కోర్టు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పద్మసాయి శ్రీ అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో మండల న్యాయ సేవ కమిటీ ఆధ్వర్యంలో ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా కళాశాల విద్యార్థులకు నల్సా స్కీం 2015 అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత మంచి అలవాట్లను చేసుకోవాలని, చెడు అలవాట్లకు బానిసైతే అది మీ భవిష్యత్తును దెబ్బతీస్తుందని అన్నారు. మత్తుకు బానిస కారాదని, దానివల్ల జరిగే అనేక దుష్పరిణామాలను ఆమె వివరించారు. దానికి దూరంగా ఎలా ఉండాలో వివరించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ కు సంబంధించిన చట్టాల గురించి, వాటి శిక్షల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాంబయ్య గౌడ్, హుజురాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బట్టల తిరుపతి, లోక్ అదాలత్ సభ్యులు కామన్ సమ్మయ్య, న్యాయవాది యతిపతి అరుణ్ కుమార్, కాసు ఐలయ్య, కాకతీయ జూనియర్ కళాశాల డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ లేని చదువు వ్యర్థం.....!

## -పాఠశాల యాదికొస్తేనే ముందు గుర్తుకు వచ్చేది క్రమశిక్షణ....!

## -టీఎస్ టీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భూక్య హజు నాయక్...

**సూర్య గంభీరావుపేట**



పాఠశాల యాది కొస్తేనే ముందు గుర్తుకు వచ్చేది క్రమశిక్షణ.అలాంటిది పాఠశాలలో విద్యార్థులు ఈ రోజులలో క్రమశిక్షణ లేకుండా ఇష్టాను సారంగా ప్రవర్తిస్తున్నారు.ఇదేంటి అని పాఠశా లలో ఉపాధ్యాయులు ప్రశ్నిస్తే మా ఇష్టం అనే ఆలోచనతో మాట్లాడుతున్నారు. ఇంట్లో తల్లిద ండ్రులు కూడా వారి పిల్లలకు హెయిర్ స్టైల్ దుస్తులు తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నట్లు అనిపిస్తుంది.ఎందుకంటే చదువుకునే విద్యార్థుల కు క్రమశిక్షణ తప్పనిసరిగా ఉండాలి. లేదంటే భవిష్యత్తులో క్రమశిక్షణ లేకుంటే వారి జీవితం వారే నాశనం చేసుకున్నట్టు అవుతుంది. ఇంటి కొస్తే తల్లిదండ్రుల మాట వినకపోవడం పాఠశా లలో కూడా ఉపాధ్యాయుల మాట వినకపోవ డం, భయం భక్తి లేకపోవడం వలన నేటి సమాజం భయం భయంగా మారుతుంది .క్రమశిక్షణ లేకపోవడం సరైన ఆహాగాన లేక పోవడం వలన అభం శుభం తెలియని చిన్నా రులు బలి అయిపోతున్నారు. వారే రౌడీలుగా మారి రోడ్లమీద ఏమాత్రం పక్కవారికి మర్యాద ఇవ్వకుండా అంతా నా ఇష్టం అని పిల్లలు ప్రవర్తిస్తున్నారు.వారి ప్రవర్తనను చూస్తుంటే రోడ్డు మీద వెళ్లే మహిళలు వృద్ధులు గాని ఇతర ఏ వర్గాలకు చెందిన వారు ఎవరైనా సరే భయాందోళనకు గురవుతున్నారు.మొదటగా ఇంటిదగ్గర పిల్లలకి వారి తల్లిదండ్రులు సరైన రీతిలో క్రమశిక్షణ ను గౌరవ మర్యాదలను నేర్పిస్తే ఏలాంటి హత్యలు కానీ అత్యాచారాలను అరికట్టవచ్చు. తన వద్ద చదువుకొని సమాజంలో గౌరవ మర్యాద లేకుండా ఇష్టానుసారంగా తిరుగుతున్న విద్యార్థులను చూస్తుంటే ఏం చేయ లేనిపరిస్థితుల్లో ఉపాధ్యాయులు వారిని చూస్తూ నిస్సహాయ స్థితిలో ఉండిపోతున్నారు.అటు తల్లిదండ్రులు ఇటు ఉపాధ్యాయులు ఏం చేయలేకపోతే కచ్చితంగా విద్యార్థుల భవిష్యత్ నాశనం అవడం ఖాయమని అనుభవమైన ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు. పాఠశాలకు వచ్చేటప్పుడు చిరిగిన జీన్స్ పాయింటు, టి షర్టు, హెయిర్ స్టైల్స్, అని సినిమాల్లో ఉన్నటువంటి యాక్టింగ్ లను నిజజీవితంలో పాఠశాలలో ప్రవర్తిస్తుంటే ఏం చేయాలని పరిస్థితి. చెడు స్నేహం చెడు మార్గం మరికొన్ని దుర అలవాటులను కూడా నేర్చుకుంటున్నారు. సిగరెట్ కాల్చడం, మందు తాగటం, గంజాయి డ్రగ్స్ వంటి, చరవాణిలో అసభ్య పోస్టులను పోస్ట్ చేయడం ఈ విధమైన అలవాటు ఉంటే వారికి చిన్నప్పుడే బిపి, షుగర్ క్యాన్సర్, వివిధ రకాల రోగాలు రావడం వారి జీవితంలో బాధపడే రోజులు త్వరగానే రావడం దురదృష్టకరం.ఏది ఏమైనా పిల్లలకి తల్లిదండ్రులు ఇంటి దగ్గర గౌరవం, మర్యాద, సంస్కారం సంస్కృతి, భాష, సాంప్రదాయం, బాధ్యత, కష్టం, నష్టం, ఓర్పు ,సహనం లాంటివి నేర్పిస్తే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుంది. ఇలా వారికి నేర్పిస్తేనే సామాజిక స్పృహ వారి జీవితానికి బంగారు బాటలు వేసిన వారమవుతామని టీఎస్,టిటిఎఫ్,(సైన్స్ఉపాధ్యాయుడు)జిల్లా అధ్యక్షుడు భూక్యా హజ్ నాయక్ పేర్కొన్నారు.

# డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

## - డ్రెయినేజీ నుండి భగీరథ నీళ్లా..?

**సూర్య మల్లాపూర్**



అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ నీళ్లతో రోగాల బారిన పడి సచ్చిన పట్టించుకునే నాథుడు లేదని మండలంలోని పాతదామరాజ్ పల్లి గ్రామ వడ్డెర కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వడ్డెర కాలనీ డ్రైనేజీలో మురుగు నీరు ఎక్కడిక్కడ నిలిచిపోవడంతో దుర్వాసనతో పాటు దోమలు ఉత్పత్తితో రాత్రివేళల్లో ఇబ్బందులు పడుతున్నారు. భగీరథ నీళ్లు అనుకొని అవి త్రాగినం కాని పైపు లైన్ డ్రెయినేజీలో నుండి వున్నది గమనించలేక పోయాం ఇటీవల కురిసిన వర్షానికి పైపులు తేలడంతో నోరెళ్లబెట్టె పరిస్థితి ఏర్పడింది అంటూ కాలనీ వాసులు ఆరోగ్య రీత్యా భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే కాలనీ శివారు నీటి ట్యాంక్ నుండి ఇచ్చిన భగీరథ కనెక్షన్ ఓ చోట డ్రెయినేజీలో,మరోచోట డ్రెయినేజీ పక్కన వుండటం, డ్రెయినేజీ నీరు నిల్వ వుండి రంగు మారడంతో కాలనీ వాసులు అయో మయానికి గురయ్యారు. పైపులైన్ లీకేజి వుంటే మా ఆరోగ్య పరిస్థితి



ఏంటని ప్రశ్నిస్తున్నారు. నిత్యం కాలనీ శివారులో గల నర్సరికి వెళ్లే కార్యదర్శి కి ఇదంతా కనబడటం లేదా.. చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నరా అనేది విడ్డూరంగా మారింది. ఓ పైపు జిల్లా అధికారులు సీజనల్ వ్యాధులు ప్రభల కుండ పారిశుధ్య పనులు చేపట్టాలని చెబుతున్నప్పటికీ గ్రామస్థాయి ఆచరణ లోపిస్తుంది. ఏది ఏమైనప్పటికీ నిల్వ నీరు కాలనీ వాసుల ఆరోగ్యానికి పెను ముప్పుగా మారింది. ఉన్నతాధికారులు స్పందిం చి అనారోగ్యానికి గురి కాకముందే సమస్యను పరిష్కారించాలని కాలని వాసులు కోరుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

# పర్యావరణాన్ని కాపాడడం అందరి బాధ్యత

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రపంచ చెట్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రధానోపా ధ్యాయులు శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఆవరణలో మొక్కలను నాటాలని విద్యార్థులకు సూచించారు.దేశంలో వాతావరణ కాలుష్యం రోజు రోజుకి పెరుగుతున్నది కావున వాతావరణ కాలుష్యం తగ్గించడానికి సకాలంలో వర్షాలు కురవాలన్నా, ప్రతి ఒక్కరు తన ఇంటి ముందు ఒక మొక్కను నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్,మల్లేశం,గంగ జమున,సత్యానా రాయణ, నాగరాజు,గంగాధర్,వనిత,శివానందం,యాస్మిన్ ఫాతిమా, పద్మజ, పిడి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# ఇష్టారాజ్యంగా దోచుకుంటున్న ప్రైవేటు పాఠశాలలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని బీజే పీ పార్టీ మండల అధ్యక్షులు మొలు మూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తమ ఇష్టారాజ్యంగా రేట్లు పెట్టుకొని పాఠ్యపుస్తకాలు, షూస్, యూనిఫామ్, పెన్నులు పెన్సిల్ లు కూడా అమ్ముతున్నారని, ఇట్టి పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి మరియు మండల ఇన్చార్జి ఎంఈఓ లు పట్టించుకునే దాఖలాలు లేవని, కేవలం మామూలుకే పరిమితమై విద్యాశాఖ ను అవినీతి శాఖగా మార్చిన ఘనత పెద్దపల్లి జిల్లా విద్యాధికారికే దక్కుతుందని అన్నారు. పెద్దపల్లి,గోదావరిఖని,మంథని ప్రాంతాల్లో ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా దోచుకుంటున్న అడగకుండా వారికి వత్తాసు పలుకుతూ విద్యాధికారులుగా చలామణి అవుతున్నారన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం లేదని, సరైన క్రీడలు ఆట స్థలాలు లేవని, చిన్న చిన్న గదులలో 50 నుంచి 60 మంది పిల్లల వరకు కూర్చోబె డుతున్నారన్నారు. నర్సరీ ఫీజు 13వేల నుండి పదవ తరగతి 36 నుంచి 40,000 వరకు వసూలు చేస్తున్నారని అన్నారు. పెద్దపల్లి జిల్లా విద్యాధికారి పై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. డీఈవో, ఎంఈఓ లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, దొంతుల సురేష్, కందుల రమేష్, పిట్టల అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

## -ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలం ములకలపల్లి గ్రామంలోని ప్రైమరీ స్కూల్ నందు సింగరేణి సంస్థ ఆధ్వర్య ంలో నిర్వహించే ఉచిత మెడికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. ఆర్జీ-3 డివిజ న్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే ఉచిత మెడికల్ క్యాంపును ముల కలపల్లి గ్రామస్తులు సద్వినియోగం చేసుకోగలరని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. క్యాంప్ లో పలు స్పెషలిస్ట్ డాక్టర్ లతో క్యాంప్ ను నిర్వహించడం జరుగుతుందని, కావున ఇట్టి ఉచిత మెడికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బొజ్జ తారకం జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



బొజ్జ తారకం 85వ జయంతి వేడుకలు సిరిసిల్లలో అన్ని వర్గాల ప్రజలు ఘన ంగా నిర్వహించారు. దళితుల హక్కుల నేత,బహుజన నాయకులు హైకోర్టు సీని యర్ న్యాయవాది పీడిత ప్రజల ఆశా జ్యోతి బొజ్జతారకం జయంతి వేడుకలు సిరిసిల్లలో ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద బొజ్జ తారకం చిత్రపటానికి పలువురు పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు.మావోయిస్టు చర్చలలో కీలక పాత్ర పోషించిన బొజ్జతారకం హైకోర్టు సీనియర్ న్యాయవాదిగా,నిరుపేదల పక్షాన నిలబడి పోరాటం చేశాడని గుర్తు చేశారు.వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో మాల మహానాడు నాయకులు రాగుల రాములు, తెలంగాణ జన సమితి నాయకులు బొజ్జ కనకయ్య,సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు,బీసీ సంఘాల నాయకులు జగ్గని మల్లేశం,వీరవేని మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# దొడ్డి కొమురయ్య వర్ధంతి కరపత్రా ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ సాయుత రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సభను సిరిసిల్లలో జూలై 4న నిర్వహి స్తున్నట్లు వర్ధంతి కమిటీ చైర్మన్ జగ్గాని మల్లేష్ యాదవ్ అన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్బు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమ రుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సభ కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వర్ధంతి కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని అమరత్వం పొందారని వారిని గుర్తు చేసుకుంటూ జులై 4న సిరిసిల్ల వాసవి కళ్యాణ మండపంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ దొడ్డి కొమురయ్య కాంచన విగ్రహాన్ని సిరిసిల్లలో ఏర్పాటు చేయాలని ఆయన చరిత్రను ప్రజలకు వివరించేందుకు పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరారు.జులై 4న జరిగే వర్ధంతి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సిఐటియు జిల్లా కార్యదర్శి మోసం రమేష్,పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గోనె ఎల్లప్ప,వీరవేని మల్లేశం,వాసం మల్లేశం,బొజ్జ కనకయ్య, బుర్ర మల్లేష్ గౌడ్,అంబటి చందు, సింగరేణి మోహన్,ఎల్లారెడ్డి సిఐటియు జిల్లా అధ్యక్షులు సోము నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# టిబిజికెఎస్ యూనియన్‌లో పలు పదవులు కేటాయింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**





సింగరేణి లో టిబిజికెఎస్ యూనియన్ లో అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి సెంటి నరీ కాలనీ కి చెందిన పలువురికి యూనియన్ లో పదవులను కేటాయిం చారు. ఆర్జీ-3, అడ్రియాల ఏరియా డివి జన్ వైస్ ప్రెసిడెంట్ గా నాగెల్లి సాంబయ్య ను, డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా పింగిళి సంపత్ రెడ్డి, ఎక్సిక్యూటివ్ మెంబర్ బోయినపల్లి శ్రీకాంత్ రావు లను నియమించారు. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

# పారిశుధ్య పనులు పరిశీలించిన కమిషనర్

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణములోని అన్ని వార్డు లలో పారిశుద్ధ్య పనులను మునిసిపల్ కమీషనర్ ఎ. జగదీశ్వర్ గౌడ్ పరిశీ లించారు. వర్షాకాలం సందర్భంగా సీజ నల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకొనుటకు ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని,సాయంత్రం వార్డుల్లో ఫాగింగ్ చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ప్రజలు సైతం పారిశుధ్యం పట్ల అవగా హన కలిగి ఉండాలని,చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి అని ఆయన సూచించారు.

# సీఐని సన్మానించిన గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**సూర్య, సెంటినరీ కాలనీ**



పదవీ విరమణ పొందనున్న రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ సీఐ రాజమౌళి గౌడ్ ను కల్లుగీత రాష్ట్ర ప్రధాన కార్య దర్శి దామరకుంట మాజీ ఎంపీ టీసీ మారగోని శంకర్ గౌడ్ శనివారం ఘనంగా పూలమాలలు, శాలువాతో సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు. అదే విధంగా రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ సీఐ రాజమౌళి గౌడ్ ను సన్మానించారు.